# మాదిరి ప్రశ్నపత్రం - 1

## పదవ తరగతి - తెలుగు

**సమయం: 3 గం॥ 15 ని॥లు**

**సూచనలు:-** I) సమాధానాలు రాయడం ప్రారంభించడానికి ముందు ప్రశ్నపత్రాన్ని క్షుణ్ణముగా 15 ని॥లు చదివి అవగాహన చేసుకోండి.

II) పార్ట్ - ఏ లో ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు విడిగా జవాబు పత్రంలో రాయండి.

III) పార్ట్- బి లో ఇచ్చిన అన్ని పత్రశ్నల జవాబులు ప్రశ్నపత్రములోనే రాసి పార్ట్-ఏ జవాబు పత్రముతో జత చేయవలెను.

**సమయం:- 2 గం॥ 45 ని॥లు పార్ట్-ఏ మార్కులు: 60**

### I అవగాహన - ప్రతిస్పందన

**అ) ఈ క్రింది పేరాను చదవండి ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1=5**

మిథిలానగర సమీపానికి చేరుకున్నారు విశ్వామిత్ర రామలక్ష్మణులు. అక్కడ ఒక ఆశ్రమాన్ని చూశాడు రాముడు. అది పాతదైనా అందంగా అగుపిస్తున్నది, కాని జన సంచారమే లేదు. ఏమిటీ చిత్రమని అడిగాడు రాముడు. అది గౌతమ మహర్షి ఆశ్రమమని ఆ కథనంత వివరించాడు విశ్వామిత్రుడు. మహా సంపన్నుడైన గౌతమ మహర్షి తన భార్య అహల్యతో ఈ ఆశ్రమంలో ఉండేవాడు. ఒకానొక సందర్భంలో అహల్య అపరాధం చేసిందని భావించి ఆగ్రహోదగ్రుడయ్యాడు గౌతముడు వేల సంవత్సరాలు అన్నపానాదులు లేక వాయువునే ఆహారంగా తీసుకుంటూ ఈ ఆశ్రమంలోనే బూడిదలో పడి ఉండమని ఆమెను శపించాడు. ఎవ్వరికి కనపడకుండా ఉంటావన్నాడు. రాముని రాకతో శాప విముక్తి కలిగి నిజరూపాన్ని పొందుతావన్నాడు. రామా గౌతమాశ్రమంలో కాలుమోపి అహల్యకు శాప విముక్తి కలిగించు" అని విశ్వామిత్రుడు ఆజ్ఞాపించాడు.

**ప్రశ్నలు**

1) గౌతమ మహర్షి ఎవరిని శపించాడు?

2) అహల్య ఏ రూపంలో పడి ఉంది?

3) గౌతమ మహర్షి ఆశ్రమం ఎలా ఉంది?

4) అహల్యకు ఎవరి ద్వారా శాప విముక్తి కలిగింది?

5) పై పేరాకు "శీర్షిక" ను పెట్టండి?

**ఆ) క్రింది పేరాను చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి? 5×1=5**

కేశవపురం అనే గ్రామము ఉంది. ఆ గ్రామములో సౌకర్యాలు అరకొరగా ఉండటం వల్ల ప్రజలు ప్రక్కన ఉన్న పట్టణం మీద ఎక్కువగా ఆధారపడేవారు అంటే రాకపోకలు, వర్తక వాణిజ్యాలు అన్నమాట. ఆ గ్రామము పొలిమేరలో ఒక శివాలయం ఉంది. అక్కడ తరుచుగా కథాకాక్షేపాలు జరుగుతూ ఉండేవి. వృద్ధులు, స్త్రీలు, ఆసక్తి గల కొంత మంది యువత వెళ్ళి వింటూ ఉండేవారు. అనేక మంది పండితులు వచ్చి తమ అమూల్యమైన వాక్కులతో ప్రజల మనస్సులను రంజింపజేసేవారు. అవి వారిలో దైవభక్తి పెంపొందడానికీ, సత్ప్రవర్తనకూ అవి దోహదపడేవి.

<u>ప్రశ్నలు</u>

6.

7.

8.

9.

10.

**ఇ) క్రింది పద్యాలలో ఏదైన ఒక పద్యానికి సమాధానం వ్రాయండి. 1×10=10**

కింది పద్యాన్ని పాదభంగం లేకుండ పూరించి భావం రాయండి.

11. కులమున్ --------------------------------వదాన్యోత్తమా!

పొత్తంబై ------------------------------- శ్రీ లోక రామేశ్వరా

**కింది పద్యానికి ప్రతి పదార్థం రాయండి.**

తెలంగాణ! భవదీయ పుత్రికులలో తీంద్రించు వైప్లవ్యసం
చలనమ్మూరక పోవలేదు! వసుధా చక్రమ్ము సారించి ఉ
జ్వల వైభాతిక భానునిన్ పిలిచి దేశంబతటన్ కాంతి వా
ర్ధులు నిండించిరి. వీరు వీరులు పరార్థుల్ తెల్గుజోదుల్ బళా!

II **వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**అ) క్రింది ప్రశ్నలలో ఏవైన 3 ప్రశ్నలకు 5 వాక్యాలలో సమాదానాలు రాయండి? 3×4=12**

12) "వీర తెలంగాణ" పాఠ్యభాగ కవిని గురించి సొంత మాటలలో రాయండి?

13) "ఎంతటి ఎత్తుకు ఎదిగినా ఉంటుంది పరీక్ష" అనే వాక్యం ద్వారా మీరు గ్రహించిన అంశాన్ని రాయండి?

14) గోలకొండ పట్టణంలో రాకపోకల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకునేవారో రాయండి?

15) "గూడూరి సీతారాం" రచయిత గారి గురించి సొంత మాటల్లో రాయండి?

16) ఉర్దూ మాట్లాడే ముస్లీం స్త్రీల భాష శుద్ధమైన భాషేనా ఎందుకు రాయండి?

17) తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన సమయంలో కల్గిన భావోద్వేగాలను రాయుము?

**ఆ) క్రింది వాటిలో ఏవైన మూడు ప్రశ్నలకు పది వాక్యాలలో జవాబులు రాయండి. 3×7×21**

18) బలి చక్రవర్తి గొప్పదాత సమర్ధిస్తూ రాయండి?

19) శతక పద్యాల ద్వారా అలవర్చుకోవాల్సిన మంచి లక్షణాలను తెలుపండి?

20) గోలకొండ కోట వైభవాన్ని రాయండి?

21) భాగ్యరెడ్డి వర్మ దళితుల అభ్యున్నతికి చేసిన కృషి వివరించండి?

22) రామలక్ష్మణుల యజ్ఞ సంరక్షణ విధానం తెలుపండి?

23) కైకేయి యొక్క స్వభావాన్ని వివరించండి?

**ఇ) కింది ప్రశ్నలలో ఒక దానికి జవాబు రాయండి. 1×7=7**

24) తెలుగు భాషా గొప్పతనాన్ని తెలియజేస్తు "కర పత్రం" తయారు చేయండి?

25) మీ పాఠశాలకు విచ్చేసిన కవిని ఇంటర్వ్యూ చేయడానికి "ప్రశ్నావళిని" తయారు చేయండి?

26) పావురం, కోకిల, ఎలుక, తాంబేలు, పదాలను ఉపయోగించి సొంతంగా కథను రాయండి?

www.sakshieducation.com

## పార్ట్-బి

**సమయం:- 30 ని॥**

**సూచనలు:-** 1) విద్యార్థులు సమాధానాలను ప్రశ్నపత్రంలో కెటాయించిన స్థలంలో రాయాలి?

2) పూర్తి చేసి పార్ట్-బి ప్రశ్నపత్రం పార్ట్- ఏ జవాబు పత్రంలో జత చేయాలి.

### I పదజాలం

**అ) కింది పదాలను ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి** **2×1=2**

1) చేతులొగ్గు:

2) గవిన్ల:

**ఆ) కింది వాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, లను బ్రాకెట్‌లలో రాయండి. 8×1=8**

3) కింది వాటిలో "హోరు" అనే పదం యొక్క అర్థం ఏది? ( )

ఎ) ధ్వని బి) చప్పుడు సి) గోల డి) తీవ్రమైన ధ్వనికి అనుకరణ

4) అఖిల "పసిడి" ఆభరణాలుధరించింది. పసిడి అర్థం ( )

ఎ) పసుపు బి) బంగారం సి) వెండి డి) వట్టి

5) మా ఊరికి సినిమా తారలు వచ్చారు. "తారలు"కు పర్యాయ పదం ( )

ఎ) నక్షత్రాలు, చుక్కలు బి) నక్షత్రాలు, దారాలు సి) తారలు, తీరాలు డి) చుక్క, తారలు

6) మా అమ్మ రోజు హరి సేవిస్తుంది. "హరి" నానార్థాలను గుర్తించుము ( )

ఎ) సిరి, విష్ణువు బి) దేవుడు, రాముడు సి) విష్ణువు, గుఱ్ఱం, బి) ఇంద్రుడు, శంకరుడు

7) నేను ప్రతిరోజు ఉదయమున లేస్తాను. "ఉదయము" నానార్థాలు కానివి ( )

ఎ) పుట్టుక, సృష్టి బి) పొద్దున, తెల్లవారి సి) ఉదయించడం, తూర్పుకొండ డి) సృష్టి, తూర్పుకొండ

8) రాజు సముద్రమును చూస్తున్నాడు. సంద్రంలో అలలు ఎగసిపడుతున్నాయి ( )

పై వాక్యంలో ప్రకృతి-వికృతులను గుర్తించు

ఎ) సముద్రం, సంద్రం బి) రాజు, సంద్రం సి) అలలు, ఎగసి డి) సంద్రం, వార్ధి

9) రత్నము పదానికి వికృతి పదం ఏది? ( )

ఎ) రచ్చ బి) రాయి సి) రతనము డి) రత్తము

10) మిక్కిలిగా ఇచ్చేవాడు వ్యుత్పత్తి పదం ( )

ఎ) హరి బి) బ్రహ్మ సి) వదాన్యుడు డి) భార్గవా

www.sakshieducation.com

## II) వ్యాకరణం

**ఇ) కిందివాటికి సరైన సమాధానం గుర్తు ఎ,బి,సి,డి, ను బ్రాకెట్లలో రాయండి. 10×1=10**

11) కిందివాటిలో "గుణవంతురాలు" ఏ సంధి ( )
   ఎ) ఉత్వ సంధి  బి) గుణసంధి  సి) రుగాగమ సంధి  డి) సవర్ణదీర్ఘ సంధి

12) "నాటకౌచిత్యం" అనే పదాన్ని విడదీస్తే ( )
   ఎ) నాట+కౌచిత్యం  బి) నాటక+ఔచిత్యం  సి) నాటకం+చిత్యం  డి) నాటకౌ+అచిత్యం

13) "మృగనేత్ర" విగ్రహవాక్య ఏది? ( )
   ఎ) మృగం వంటి నేత్రములు కలదు.  బి) మృగము వలే నేత్రములు
   సి) మృగం వంటిది  డి) నేత్రములు మృగలది

14) ద్విగు సమాసానికి ఉదహరణ కానిది ( )
   ఎ) దశకంఠుడు  బి) నాలుదిక్కులు  సి) మూడడుగులు  డి) శక్తియుక్తులు

15) అతిశయోక్తి అలంకారానికి ఉదాహరణ ( )
   ఎ) మా ఇంటి ముందున్న భవనం ఆకాశాన్ని తాకుతుంది.
   బి) రాత్రిపూట ఆకాశంలో వెన్నల వస్తుంది.
   సి) చీకటిలో తాడు చూసి పామని భయపడ్డాను.
   డి) మట్టిలోని వాసన సువాసన వెదజల్లుతుంది.

16) అంత్యాను ప్రాసాలంకార నిర్వచనం ( )
   ఎ) ఒక అక్షరం అనేకసార్లు తిరిగి రావడం
   బి) పదాలు తిరిగి తిరిగి వస్తూ అర్థ భేదం కలిగి ఉండడం
   సి) ఒకే పదాన్ని అర్థం ఒకే అయిన తాత్పర్య భేదంలో రావడం
   డి) ఒకే అక్షరం లేదా రెండు మూడు అక్షరాలు వాక్యం మాటి మాటికి రావడం

17) తల్లీ! నీ ప్రతిభా విశేషములు భూతప్రేత హస్తమ్ములన్ పద్యపాదంలో గణాలు ( )
   ఎ) నజభజజజర  బి) సభరనమయవ  సి) మసజసతతగ  డి) భరనభభరవ

18) "ఆట వెలది" ఏ పద్యం ( )
   ఎ) వృత్త పద్యం  బి) జాతులు  సి) ఉపజాతి  డి) ఏదికాదు

19) అంజలి తాను రానని కవితతో అన్నది ( )
   ఎ) ప్రత్యక్ష వాక్యం  బి) కర్మణి  సి) పరోక్షవాక్యం  డి) అన్ని

20) వాజ్మయం గణాలు ( )
   ఎ) UUI  బి) UIU  సి) UII  డి) UUU